కలెక్టరేట్‌లో జెండావందనం చేస్తున్న కలెక్టర్

డిచ్‌పల్లిలోని ఏడో బెటాలియన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న కమాండెంట్

నిజామాబాద్ నగరపాలక సంస్థలో జెండా వందనం చేస్తున్న మేయర్ నీతూకిరణ్, ఎమ్మెల్యే ధన్‌పాల్

క్యాంపు కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న సీపీ కల్మేశ్వర్ సింగెనవార్

జిల్లా కేంద్రంలో జాగృతి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నిజామాబాద్ రూరల్ ఎంపీపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో

త్రివర్ణ పతాక రెపరెపలు..

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఆగస్టు15: జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాలు, పట్టణాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. అన్ని మండల కేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్లు, పట్టణాల్లో మున్సిపల్ కార్యాలయాలు, కోర్టుల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. విద్యా సంస్థలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు. పలుచోట్ల ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో జిల్లా జడ్జి సునీత కుంచాల జాతీయ జెండా ఎగరవేశారు. బాల్కొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి జెండాను ఎగురవేశారు. బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీ ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో జెండా వందనం చేస్తున్న జడ్జి సునీత కుంచాల

ఆర్మూర్ కోర్టులో జెండా ఎగురవేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి నసీం సుల్తానా

భీమ్‌గల్‌లో జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ ప్రేమలత

టీయూలో జెండా వందనం చేస్తున్న రిజిస్ట్రార్, అధ్యాపకులు

నందిపేట్ తహసీల్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఆనంద్‌కుమార్..

ముప్కాల్‌లో..

మోపాల్ పంచాయతీలో జెండావిష్కరణ

బోధన్‌లో జెండాకు వందనం చేస్తున్న జిల్లా ఐదో అదనపు న్యాయమూర్తి రవికుమార్, న్యాయమూర్తులు

బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో జెండాను ఎగరవేస్తున్న జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్

నవీపేట తహసీల్ కార్యాలయం వద్ద..

కోటగిరి తహసీల్ కార్యాలయంలో ..

కమ్మర్‌పల్లి బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భీమ్‌గల్‌లో జెండా ఎగురవేస్తున్న సీఐ నవీన్‌కుమార్

బోధన్ ఆర్డీవో కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, అధికారులు

మాక్లూర్ మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల ప్రత్యేకాధికారి ముత్తెన్న, అధికారులు

పోతంగల్ జిల్లా పరిషత్ పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఇందల్వాయిలో జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోర్తాడ్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు..

బాల్కొండ తహసీల్ కార్యాలయం వద్ద..

ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి..

రుద్రూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద..

వేల్పూర్‌లోని పీఏసీఎస్ వద్ద..

ఏర్గట్ల తహసీల్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీలత, సిబ్బంది..

రెంజల్‌లో జెండాకు వందనం చేస్తున్న అధికారులు, విద్యార్థులు

చింతకుంట వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

చందూర్‌లో జండా వందనంచేస్తున్న తహసీల్దార్ శాంత

'స్వాతంత్ర్య' వేడుకల్లో పాల్గొన్న ఐఎంఏ ప్రతినిధులు

జక్రాన్‌పల్లి తహసీల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

ధర్పల్లిలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్, సిబ్బంది

ఆర్మూర్ పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జెండా బాలాజీ జాతర ఉత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు రాజేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి వేర్వేరుగా పూజలు నిర్వహించారు.– ఆర్మూర్‌టౌన్, ఆగస్టు15

బీఆర్ఎస్ కమ్మర్‌పల్లి గ్రామ అధ్యక్షుడిగా నరేందర్

నరేందర్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోర్తాడ్, ఆగస్టు15: బీఆర్ఎస్ కమ్మర్‌పల్లి గ్రామ అధ్యక్షుడిగా కే.నరేందర్‌ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిని గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం స్వామి, సుధాకర్, సంత రాజేశ్వర్, సుమన్, మురళీ, అశోక్, సుభాష్, హరీశ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

నడ్పల్లి వీడీసీ ఎన్నిక

డిచ్‌పల్లి, ఆగస్టు 15 : నడ్పల్లి వీడీసీ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా ఆర్. అశోక్‌ను, ఉపాధ్యక్షుడిగా బి.గంగాధర్, సలహాదారుడిగా కె.గంగారాం, కార్యదర్శిగా కె.రవి, ప్రధాన కార్యదర్శిగా కె. సైదులు, కోశాధికారిగా బి.రవి, సభ్యులుగా బి. గంగారాం, బి.చిన్నయ్య, ఎం.జోజి ఎన్నికయ్యారు.

'నమస్తే'లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

డిచ్‌పల్లి, ఆగస్టు 15: మండల కేంద్రంలోని నమస్తే తెలంగాణ దినపత్రిక యూనిట్ కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ నేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎడిషన్ ఇన్‌చార్జి రమేశ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనిట్ మేనేజర్ గడ్డి ధర్మరాజు, బ్యూరో ఇన్‌చార్జి జూపల్లి రమేశ్, ప్రకటనల విభాగం మేనేజర్ శ్రీకాంత్, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఉద్యోగులు

బాధ్యతల స్వీకరణ

వినాయక్‌నగర్/మోర్తాడ్/నవీపేట/భీమ్‌గల్/వేల్పూర్/ ఏర్గట్ల/ బాల్కొండ, ఆగస్టు 15: నిజామాబాద్ రెండో టౌన్ ఎస్సైగా యాసిర్ ఆరాఫత్, ఐదో టౌన్ ఎస్సై గా వెంకట్ రావు, నిజామాబాద్ రూరల్ ఎస్సైగా మహ్మద్ ఆరీఫ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.త్రీ టౌన్ ఎస్సైగా ఉన్న ప్రవీణ్ కుమార్ ఇంకా రిలీవ్ కాలేదు. ఆయన స్థానంలో ఆదిలాబాద్ నుంచి బదిలీపై ఇక్కడికి రావాల్సి ఉంది. మోర్తాడ్ నుంచి బదిలీపై కమ్మర్‌పల్లికి ఎస్సైగా వచ్చిన అనిల్‌రెడ్డికి స్థానికులు స్వాగత సన్మానించారు. కమ్మర్‌పల్లి నుంచి బోధన్‌కు బదిలీపై వెళ్తున్న ఎస్సై రాజశేఖర్‌ను సన్మానించి వీడ్కోలు పలికారు. నవీపేట నుంచి బదిలీపై వెళ్తున్న ఎస్సై యాదగిరిగౌడ్‌ను పోలీసు సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు సన్మానించారు. అనంతరం మండల కేంద్రంలో వాహనంలో ఊరేగించారు. భీమ్‌గల్ ఎస్సైగా మహేశ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి నుంచి నందిపేట్‌కు బదిలీ అయిన హరిబాబుకు సిబ్బంది వీడ్కోలు పలికారు. వేల్పూర్ ఎస్సైగా నాగనాథ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన వినయ్ నవీపేట్‌కు బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్లిన ఎస్సైని పోలీస్ సిబ్బంది సన్మానించారు. ఏర్గట్ల ఎస్సై మచ్చేందర్‌రెడ్డి బదిలీపై వెళ్లగా రాము బోధ్ నుంచి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. బాల్కొండ ఎస్సైగా నరేశ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎండి.యాసిర్ అర్పత్ నిజామాబాద్ 2 టౌన్‌కు బదిలీ అయ్యారు.

నవీపేటలో బదిలీపై వెళ్తున్న ఎస్సైని సన్మానించి ఎత్తుకొని బయటికి వస్తున్న పోలీస్ సిబ్బంది

నిజామాబాద్ తహసీల్దార్ శ్రీరామోజు నాగార్జున ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయన జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ చేతులమీదుగా పురస్కారం అందుకున్నారు.

విధులో నిర్లక్ష్యం వహించిన ఎస్సైపై వేటు

వినాయక్‌నగర్, ఆగస్టు 15: నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై సీపీ వేటు వేస్తున్నారు. ఇందులో భాగంగా ముప్కాల్ ఎస్సై భాస్కరచారి పెట్రోకార్‌ను వారికి సూచించిన రూట్స్‌లో తిప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహించినట్లు విచారణలో తేలింది. దీంతో దీంతో సదరు ఎస్సైని ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తు సీపీ ఆదేశాలు జారీ చేశారు.

'వీడీసీ నిధులపై ఆరోపణలు అవాస్తవం'

బోధన్, ఆగస్టు 15: బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ నిధుల లెక్కల్లో గందరగోళం ఉందని, సుమారు 65 లక్షల దుర్వినియోగమైనట్లు తమ కమిటీకి చెందిన కార్యవర్గసభ్యుడు ఒకరు ఆరోపణలు చేయడం తగదని, ఆయన ఆరోపణల్లో వాస్తవం లేదని బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సింగం బాగారెడ్డి యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని మహాలక్ష్మి ఆలయంలో విలేకరులతో కమిటీ కోశాధికారి కొండ్ర వెంకటి, ఉపాధ్యక్షుడు రుద్ర సత్యనారాయణ, మాసూల్ శ్రీనివాస్, సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు.

సంక్షిప్తంగా..

- **క్రీడా వస్తువులు వితరణ-** ఆర్మూర్‌టౌన్, ఆగస్టు15: పట్టణంలోని పెర్కిట్‌లో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు, క్రీడా వస్తువులను వ్యాపారవేత్త ఏనుగు దయానంద్‌రెడ్డి వితరణ చేసినట్లు హెచ్ఎం రవీందర్ గురువారం తెలిపారు.
- **పూర్వవిద్యార్థికి ఆర్థిక సాయం-** ముప్కాల్, ఆగస్టు 15: మండల కేంద్రానికి చెందిన కంచు లావణ్య వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందింది. 1995-96 విద్యార్థులు బాధిత కుటుంబానికి గురువారం రూ.26500 ఆర్థిక సాయం అందించారు.
- **పాఠశాలకు వితరణ-** డిచ్‌పల్లి, ఆగస్టు 15 : డిచ్‌పల్లి ఆదర్శ పాఠశాలలో 6 నుంచి పదో తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలకు విరాళం ప్రకటించారు. డిచ్‌పల్లి గ్రామానికి చెందిన నీరడి కరణ్ రూ. 10 వేల విలువైన బహుమతులు, నిఖిల్ రూ. 12 వేల విలువైన 30 జతల స్పోర్ట్స్ డ్రెస్‌ను పాఠశాలకు అందజేశారు. వారిని ప్రిన్సిపాల్ గణేశ్ అభినందించారు.
- **విద్యార్థినికి సన్మానం -** వేల్పూర్, ఆగస్టు 15: గత 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతిభ చూపిన స్థానిక జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు పిట్ల నిశిత (10 జీపీఏ), టీకాయి అనుష్క (9.8), భూక్యా భానుప్రసాద్ (9.8 జీపీఏ)లకు హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ, వేల్పూర్ ఎస్సెస్సీ 2002-03 బ్యాచ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రశంసపత్రం, నగదు బహుమతి అందించారు.
- **డాక్టర్ శివానికి సన్మానం:** ఖలీల్‌వాడి, ఆగస్టు 15: నిజామాబాద్ మెడికల్ కళాశాల విద్యార్థిని కానుకంటి శివానీ ఎంబీబీఎస్ (2023-24) ఫస్ట్ డివిజన్‌లో ఉత్తీర్ణత సాధించింది. ఈ మేరకు హైదరాబాద్‌లోని రాష్ట్ర వంజరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వా తంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆమెను హైకోర్టు రిటైర్డ్ జడ్జి బి.చంద్రకుమార్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు.
- **చెరువులో పడి ఒకరి మృతి:** రుద్రూర్, ఆగస్టు 15: మండలంలోని రాయకూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల నారాయణ(38) గురువారం చెరువులో చేపల వేటకు వెళ్లగా.. ప్రమాదవశాత్తు వల చుట్టుకొని మృతి చెందినట్లు ఏఎస్సై రాజు తెలిపారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.